# కొలువుల జాతర

- కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి ప్రకటన విడుదల
- సివిల్, ఏఆర్ విభాగాల్లో మొత్తం **4,548** పోస్టులు
- ఆన్‌లైన్‌లో ప్రకటన విడుదల చేసిన డీజీపీ రాముడు
- వయోపరిమితి పరిశీలనలో ఉందని వెల్లడి
- తొలిసారిగా అభ్యర్థులకు ప్రాథమిక పరీక్ష

ఈనాడు – అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో కొలువుల జాతర మొదలైంది. హోంశాఖ పరిధిలోని సివిల్, ఆర్మడ్ రిజర్వు విభాగాలు, జైళ్ల శాఖలో 4,548 పోస్టుల భర్తీకి శుక్రవారం ప్రకటన విడుదలైంది. ఏపీ డీజీపీ జేవీ రాముడు విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగాల భర్తీ ప్రకటనను ఆన్‌లైన్ ద్వారా విడుదల చేసి..ఆ వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల సౌలభ్యం కోసం రాష్ట్ర స్థాయి పోలీసు నియామక మండలి(ఎస్ఎల్‌పీఆర్‌బీ) రూపొందించిన recruitment.appolice.gov.in వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. దరఖాస్తుల స్వీకరణ, హాల్ టిక్కెట్ల జారీ, సందేహాల నివృత్తి వంటివి ఈ వెబ్‌సైట్ ద్వారానే జరుగుతాయని డీజీపీ వెల్లడించారు. ఉద్యోగాల నియామక ప్రక్రియ రెండేళ్లు ఆలస్యమైనందున ఆ మేరకు అభ్యర్థులకు రెండేళ్ల వయోపరిమితి పెంచాలని కోరుతూ ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపించామని, అవి పరిశీలనలో ఉన్నాయని వివరించారు. తొలిసారిగా అభ్యర్థుల ఎంపికకు ప్రాథమిక పరీక్ష నిర్వహించి, అందులో అర్హత సాధించిన వారికి మాత్రమే దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నామన్నారు. అనంతరం ప్రధాన పరీక్ష చేపట్టి అభ్యర్థులను ఎంపిక చేస్తామని వివరించారు. రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాలకు ఎంపికైన వారికి శిక్షణనిచ్చేందుకు సరిపడా వసతులు పూర్తిస్థాయిలో లేకపోవడంతో దశల వారీగా పోస్టుల భర్తీకి ప్రకటనలు విడుదల చేస్తున్నామన్నారు. ఉద్యోగాల భర్తీకి విడుదలైన ప్రకటన వివరాలు ఇలా ఉన్నాయి...

## పోస్టులు వివరాలు

| | |
|---|---|
| ■ మొత్తం భర్తీ చేయనున్న పోస్టులు: | **4,548** |
| ■ సివిల్ పోలీసు కానిస్టేబుల్ (మహిళలు, పురుషులు): | **3,216** |
| ■ ఆర్మడ్ రిజర్వు కానిస్టేబుల్ (మహిళలు, పురుషులు): | **1,067** |
| ■ జైలు వార్డర్ (పురుషులు): | **240** |
| ■ జైలు వార్డర్ (మహిళ): | **25** |

## ఏయే తేదీల్లో ఏం చేయాలంటే

- దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమయ్యే తేదీ: 03.08.2016 ఉదయం 10 గంటల నుంచి
- దరఖాస్తుల స్వీకరణకు తుది గడువు: 14.09.2016, సాయంత్రం 5 గంటల వరకూ
- ప్రాథమిక పరీక్ష నిర్వహణ తేదీ: 16.10.2016 (ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ
- పరీక్ష తేదీకి సరిగ్గా పది రోజులు ముందునుంచే వెబ్‌సైట్ ద్వారా ప్రాథమిక పరీక్ష

(మిగతా 2లో)

# కొలువుల జాతర

(మొదటి పేజీ తరువాయి)

హాల్‌టిక్కెట్లను పొందవచ్చు

## అర్హతలు

- ★ సివిల్, అర్మడ్ రిజర్వు కానిస్టేబుల్ ఉద్యోగాలకు 01.07.2016 నాటికి 18-22 ఏళ్ల మధ్య ఉండాలి. (02.07.1994-01.07.1998 మధ్య పుట్టిన వారై ఉండాలి)
- ★ జైలు వార్డర్లు (పురుషులు, మహిళలు) ఉద్యోగాలకు 01.07.2016 నాటికి 18-30 ఏళ్ల మధ్య ఉండాలి (02.07.1986-01.07.1998 మధ్య పుట్టిన వారై ఉండాలి)
- ★ ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులైతే పై ఉద్యోగాలకు నిర్దేశించిన వయసు కంటే అయిదేళ్ల వయసు సడలింపు ఉంటుంది.

## విద్యార్హతలు

- ★ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత (01.07.2016 నాటికి పూర్తి చేసి ఉండాలి)
- ★ ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులైతే పదో తరగతి ఉత్తీర్ణత పొంది ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసి ఉండాలి
- ★ రిజిస్ట్రేషన్ రుసుము: రూ.300 (ఓసీ, బీసీ అభ్యర్థులకు)
- ★ ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకైతే: రూ.150
- ★ ఏపీఆన్‌లైన్/టీఎస్‌ఆన్‌లైన్/మీ సేవా కేంద్రాల్లో రుసుము చెల్లించవచ్చు

## శారీరక దారుఢ్యం

- ★ సివిల్, ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే వారికి పురుషులైతే 167.6 సెం.మీ ఎత్తు, 86.3 సెం.మీ ఛాతీ ఉండాలి. ఊపిరి పీల్చితే ఛాతీ అయిదు సెం.మీ పెరగాలి
- ★ మహిళలైతే 152.5 సెం.మీ ఎత్తు, 40 కిలోల కంటే తక్కువ కాకుండా బరువు ఉండాలి
- ★ జైలు వార్డరు పురుష అభ్యర్థులకైతే 164 సెం.మీ కంటే తక్కువ కాకుండా ఎత్తు, 83 సెం.మీ కంటే తక్కువ కాకుండా ఛాతీ ఉండాలి
- ★ మహిళా అభ్యర్థులకైతే 153 సెం.మీ కంటే తక్కువ కాకుండా ఎత్తు, 45.5 కిలోల కంటే తక్కువ కాకుండా బరువు ఉండాలి.

## ప్రాథమిక పరీక్ష

- ★ అభ్యర్థులందరికీ ప్రాథమిక పరీక్ష 200 మార్కులకు ఉంటుంది. మూడు గంటల్లోపు ఈ పరీక్ష రాయాలి
- ★ ఓసీ అభ్యర్థులైతే 40 శాతం, బీసీలు 35 శాతం, ఎస్సీ, ఎస్టీ/మాజీ సైనికులు అయితే 30 శాతం మేర అర్హత మార్కులు సాధించాలి.
- ★ ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ పద్ధతిలోనే ఉంటాయి.
- ★ ఈ మార్కులేవీ తుది జాబితాలో కలపరు.

## ఇతర అంశాలు

- ★ ప్రాథమిక పరీక్ష, శారీరక దారుఢ్య పరీక్షల్లో అర్హత సాధించిన వారికి 200 మార్కులకు ప్రధాన పరీక్ష (మెయిన్స్) ఉంటుంది. (సివిల్ కానిస్టేబుల్, మహిళా, పురుష జైలు వార్డరు అభ్యర్థులు)
- ★ ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు పోటీ పడేవారికి 100 మార్కులకు రాత పరీక్ష ఉంటుంది. మరో 100 మార్కులకు శారీరక దారుఢ్య పరీక్ష ఉంటుంది.

## రాత పరీక్ష సిలబస్

- ★ ఆంగ్లం, అంకగణితం(అరిథ్‌మెటిక్), జనరల్ సైన్సు, భారత చరిత్ర, భారత సంస్కృతి, భారత జాతీయోద్యమం, భారత భౌగోళిక శాస్త్రం, రాజనీతిశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, జాతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యం కలిగిన వర్తమాన అంశాలు, రీజనింగ్/మెంటల్ ఎబిలిటీ పరీక్ష

## కొత్త సంస్కరణలివి

- ★ సివిల్ పోలీసు విభాగంలో మహిళ అభ్యర్థులకు 33 1/3 శాతం, ఏఆర్ విభాగంలో 20 శాతం రిజర్వేషను కల్పించారు. ఆయా పోస్టులకు సరిపడా మహిళలు రాకపోతే వాటిని పురుష అభ్యర్థులతో భర్తీ చేస్తారు.
- ★ 5 కిలోమీటర్ల పరుగు పందెం పూర్తిగా రద్దు చేశారు.
- ★ గతంలో అయిదు విభాగాల్లో శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహించేవాళ్లు. వాటిని మూడింటికి తగ్గించారు. హైజంప్, షార్ట్‌పుట్‌లను తొలగించారు.
- ★ సాంకేతిక విభాగాలకు సంబంధించిన పోస్టులకు ఎలాంటి ప్రాథమిక పరీక్ష ఉండదు.
- ★ అభ్యర్థులు ఏవైనా అంశాలపై ఫిర్యాదు చేయాలంటే 9441450639 నెంబర్‌కు సంక్షిప్త సందేశం ద్వారా, కాల్ చేసి చెప్పవచ్చు
- ★ recruitmentappolice2016@gmail.com కు మెయిల్ చేయవచ్చు

### శారీరక దారుఢ్య పరీక్షలు ఎంత సమయంలో పూర్తిచేయాలంటే..

| విభాగం | జనరల్ | మాజీ సైనికులు | మహిళలు |
|---|---|---|---|
| 100 మీటర్ల పరుగు | 15 సెకన్లు | 16.5 సెకన్లు | 18 సెకన్లు |
| లాంగ్ జంప్ | 3.80 మీటర్లు | 3.65 మీటర్లు | 2.75 మీటర్లు |
| 1600 మీటర్ల పరుగు | 8 నిమిషాలు | 9.30 నిమిషాలు | 10.30 నిమిషాలు |